రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

తెనాలిరూరల్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని ప్రజలు ఆనందోత్సాహాలతో గురువారం జరుపుకున్నారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలతో పాటు, ప్రధాన కూడళ్లలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవించారు. దేశభక్తిని చాటారు.

కోర్టుల ప్రాంగణంలో..

పట్టణ కొత్తపేటలోని తెనాలి కోర్టుల ప్రాంగణంలో 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి. శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బేతాళ ప్రభాకర్ జెండాను ఆవిష్కరించారు. న్యాయమూర్తులు ఎం. శ్రీధర్, పవన్‌కుమా, వివేక్ వర్ధన్, పి. రాజశేఖర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

తెనాలి తహసీల్దార్ కార్యాలయంలో స్వతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డిప్యూటీ తహసీల్దార్ ఎస్. హెనా ప్రియ, ఏఎస్ఓ వాసుబాబు, వన్ టౌన్ ఎస్ఐ కరిముల్లా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో..

పోలీసు శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను అన్ని పోలీస్‌స్టేషన్లలో ఆవిష్కరించారు. తెనాలి సబ్ డివిజనల్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంపైన డీఎస్పీ బి.జనార్ధనరావు, వన్‌టౌన్, టూ టౌన్, రూరల్ సర్కిల్ కార్యాలయాల్లో సీఐలు మల్లికార్జున రావు, ఎ.సుధాకర్, ఎస్.రమేష్‌బాబు, బి. శ్రీనివాస రావు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. తెనాలి జీఆర్పీ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఎస్ఐ వెంకటాద్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయండి

తెనాలిఅర్బన్: 22వ ఆంధ్రా బెటాలియన్ తెనాలి కమాండింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు కొత్తపేట లోని రావి సాంబయ్య మున్సిపల్ బాయ్స్ హైస్కూల్‌లోని ఎన్‌సీసీ విద్యార్థులు హర్ గర్ తిరంగ సైకిల్ ర్యాలీని గురువారం పట్టణంలో నిర్వహించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలనే నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ మౌళాబి, ఎన్‌సీసీ అధికారి పరిశా, సర్దార్, ఆంధ్రా బెటాలియన్ సిబ్బంది సుబేదార్ జ్యోతి సింగ్, నయాబ్ సుబేదార్, దివెండర్ సింగ్, హవల్దార్ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో...

తెనాలిఅర్బన్: స్వాతంత్య్ర సమరయోధులు చూపిన బాటలో నడుస్తూ సుసంపన్నమైన భారత దేశ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పిలుపునిచ్చారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండాను గురువారం ఆమె ఎగురవేశారు. బ్రిటీష్‌వారిని భారతదేశం నుంచి తరిమేందుకు ఎందరో మహానుభావులు అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. మహాత్మాగాంధీ శాంతియుత పోరాటం ద్వారా భారతజాతీకి స్వాతంత్య్ర తీసుకువచ్చారని చెప్పారు. ఈ పోరాటంలో అనేక మంది ఆశువులుబాసారని గుర్తు చేశారు. వారందనికి స్మరించుకుంటూ వారి ఆశయసాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ అత్తోట నాగవేణి, కౌన్సిలర్లు వీర్లపాటి విజయలక్ష్మి, గుంటూరు కోటేశ్వరరావు, పేరం సంజీవరెడ్డి, కో-ఆప్షన్ సభ్యురాలు గౌరికపూడి నిర్మలాదేవి, అసిస్టెంట్ కమిషనర్ అనూష, పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

- 15వ వార్డులోని వాసిరెడ్డి మున్సిపల్ స్కూల్‌లో కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో చెన్ను శ్రీనివాసరావు, ఇనుగంటి సుబ్బారావులు జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యలవర్తి గంగాధరరావు, పి.కుటుంబరావు, మామిడిల సుమన్, జగదీష్ పాల్గొన్నారు.
- జనసేన తెనాలి నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండాను సీనియర్ నాయకులు తోటకూర వెంకట రమణరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఓఎస్‌డీ యేసురత్నం మాట్లాడుతూ అందరూ జాతీయ స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.
- సుల్తానాబాద్‌లోని మార్తా గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన జెండాను చైర్మన్ యనమల ఈశ్వర్ ఎగురవేశారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.
- తెనాలి మండలం ప్రగడకోటయ్యనగర్‌లోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండాను నియోజకవర్గ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు ఎగురవేశారు.
- టు టౌన్ పోలీసుస్టేషన్ రోడ్డులోని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం కార్యాలయంలో, బస్టాండ్ అవుట్‌గేట్ వద్ద ఉన్న ఈగర్ రెస్టారెంట్ వద్ద, బాలాజీరావుపేటలోని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండాలను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఎగురవేశారు. కార్యక్రమంలో సుద్దపల్లి నాగరాజు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షరీఫ్, షేక్ బాషా, ఈదర శ్రీనినివాసరావు, కన్నెగంటి మురళీ, నల్లూరి వెంకటేశ్వరరావు, ఈదర వెంకట పూర్ణచంద్, కనిగిచర్ల రామకాంత్ పాల్గొన్నారు.
- తెనాలి మండలం అంగలకుదురులోని కృష్ణవేణి పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన జెండాను బిజెపి తెనాలి మండల అధ్యక్షుడు కడియాల నందకిషోర్ ఎగురవేశారు. కార్యక్రమంలో స్కూల్ నిర్వాహకులు కాట్రగడ్డ శ్రీనివాస్, కనగల హరి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.
- నాజర్‌పేటలోని సెయింట్ పాల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జెండాను ప్రిన్సిపల్ ఎంఎ లింకన్‌బాబు ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి షీలా సుజని, కీర్త అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.
- జెఎంజె కళాశాలలో ఏర్పాటు చేసిన జెండాను నాగార్జున యూనివర్శిటీ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ గుజ్జర్లమూడి కృపాచారి ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ షైనీ, పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.
- స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వహబ్‌చౌక్‌లో కుర్రా శ్రీను, సయ్యద్ బాషాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఆర్మీలో సేవలు అందించిన దావులూరి వెంకట శివప్రసాద్, యంద్రపాటి అభిరామ్, దండా శ్రీనివాసరావులు ఎగురవేశారు. అనంతరం వారితో పాటు ద బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి యంద్రపాటి ఆశోక్‌కుమార్, గీతా ఆర్ట్స్ నిర్వాహకులు కదారి సుబ్బారావు, టైలర్ షేక్ సుబానీలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కుర్రా సుజాత, గుంటూరు కోటేశ్వరరావు, పసుపులేటి త్రిమూర్తి, దేసు యుగంధర్, పట్టణ ప్రముఖులు తోటకూర వెంకటరమణరావు, ముమ్మనేని భానుమతి, పీపీ కోట రమేష్‌బాబునాయుడు, ఎంపీటీసీ మైలా భానుప్రసాద్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, షేక్ మీరావలి, అక్కల రమేష్ పాల్గొన్నారు.
- రైల్వేస్టేషన్ రోడ్డులోని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండాను వ్యవస్థాపకులు అక్కిదాసు కిరణ్‌కుమార్ ఎగురవేశారు.
- చెంచుపేటలోని కె.ఎస్.ఎం. హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన జెండాను ప్రముఖ కాంట్రాక్టర్ రావి భగవత్ దత్ ఎగురవేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కౌన్సిలర్లు గోగిరెడ్డి మానసరెడ్డి, బోయపాటి అరుణలు బహుమతులు అందజేశారు.

కొల్లిపరలో...

కొల్లిపర: మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో , పాఠశాలల్లో గురువారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ సిద్ధార్థ, ఆర్ఐ శ్రీనివాసరావు, ఎంపీపీ పద్మావతి సంజీవరెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎవో చంద్రమోహన్, ఈవోపిఆర్డీ పూర్ణశంకరరావు, ఏఎస్ఐ పోతురాజు, ఎంఈవో సాల్మాన్‌రాజు, ఝాన్సీలత తదితరులు ఆయా కార్యాలయంలో జెండా ఎగురవేశారు. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించి జెండా ఎగురవేశారు.


కోర్టుల ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు

తొలి స్వాతంత్య్ర దినోత్సవ సంబరాలను చూశా!!


మాట్లాడుతున్న పి.వీరబ్రహ్మం

తెనాలి: వారంతా వయోవృద్ధులు...ఏదొక రంగంలో పనిచేసి విశ్రాంత జీవితం అనుభవిస్తున్న వారు. అలాంటి ఎందరికో స్వాతంత్య్ర దినోత్సవం రోజున ఓ వేదిక దొరికింది. జ్ఞాపకాల మూట విప్పారు. తమ అనుభవాలను పంచుకున్నారు. 'స్వాతంత్య్రం వచ్చినరోజును చూశాను' అంటూ 97 ఏళ్ల వృద్ధుడు పి.వీరబ్రహ్మం ఆనాటి సంబరాలను ఏకరువు పెట్టినపుడు సభికులంతా చెవులు రిక్కించారు. సంభమాశ్చర్యాలకు లోనయ్యారు. ఒక్కొక్కరిదీ ఒక్కో అనుభవం. ఆచరించదగిన సలహాలను సూచించారు.

మానవత స్వచ్ఛంద సేవాసంస్థ, తెనాలి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించిన '70 ఏళ్లు పైబడిన వృద్ధులతో ఆత్మీయ అనుభవాల వేడుక' విశేషాలివి. స్థానిక ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజీ ఆవరణలో సాయంత్రం జరిగిన సమావేశంలో వివిధ రంగాల్లో పనిచేసి, ప్రస్తుతం విశ్రాంత జీవనం గడుపుతున్న వందమందికి పైగా హాజరయ్యారు. ఇందులో మహిళలూ ఉన్నారు. వారిలో పలువురు తమ అనుభవాలను అందరితోనూ పంచుకున్నారు. రాచాబత్తుని బ్రహ్మం అనే వయోవృద్ధుడు, స్వాతంత్య్రయోధుడైన తన తండ్రి రాచాబత్తుని సూర్యనారాయణ గురించి చెప్పారు. ఆయన కారణంగానే తమ కుటుంబానికి సమాజసేవ అలవడినట్టు చెప్పారు.

డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా చేసిన వై.రమేష్‌బాబు పర్యావరణానికి కలుగుతున్న హానిపై ఆవేదన వ్యక్తం చేశారు. మానవత సంస్థ పర్యావరణ పరిరక్షణ కృషిని చేపట్టాలని ఆయన సలహానిచ్చారు. ముగ్గురు రాష్ట్రపతులను కలిసిన తన అనుభవాన్ని డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు వివరిస్తే, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ తెలుగు శాఖాధిపతిగా చేసిన ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి, విశ్రాంత అధ్యాపకుడు గుమ్మడి నారాయణరావు తమ అనుభవాల్లో కొన్నింటిని వెల్లడించారు. వయోవృద్ధులు తమ అనుభవాలను, ఆలోచనలను పంచుకోవటానికి తగిన వేదికను కల్పించాలనే భావనతోనే ఈ వేడుకను ఏర్పాటుచేసినట్టు మానవత తెనాలి చైర్మన్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ చెప్పారు. దీనివల్ల వారికి మానసిక సంతృప్తి కలుగుతుందని, వారి అనుభవాలు తమ సంస్థకు మార్గదర్శకాలు కాగలవని భావించామన్నారు. మానవత ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ఓంకార్ ప్రసాద్, కన్వీనర్ తన్నీరు శ్రీనివాసబాబు, కార్యదర్శి డీవీ సోమయ్య శాస్త్రి, పి.వాసు, చిట్టినేని సాంబశివ రావు పర్యవేక్షించారు.

సమరయోధుల త్యాగాలు నేటితరానికి స్ఫూర్తి

మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్


పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: దేశానికి స్వాతంత్య్రం కోసం నాటి యోధులు చేసిన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని నేటితరం ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సూచించారు. స్థానిక గంగానమ్మపేటలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్య్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా వందనం చేశారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశంలోని ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్య్రాలతో జీవించాలనీ, మనల్ని మనమే పరిపాలన చేసుకోవాలనీ, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో స్వాతంత్య్ర ఉద్యమం సాగిందన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించిన ఫలితంగానే స్వాతంత్య్రం లభించిందని చెప్పారు. అతి పెద్ద ప్రజాస్వామ్య పాలన ఆవిర్భావానికి వారు చేసిన త్యాగాలే మూలమని స్పష్టంచేశారు. ఆ త్యాగధనుల స్ఫూర్తితో నేటితరం దేశసమగ్రత, సమైక్యతకు ఒక్కటే గళంగా ఉండాలనీ, పాలకులు ఎవరైనా, ప్రభుత్వాలేవైనా ఐక్యతను చాటాలన్నారు. త్యాగధనుల త్యాగాలను స్మరించుకుంటూ, భవిష్యత్ తరాలకు తీసుకెళ్లాలనీ, ఆదర్శంగా జీవించాలని సూచించారు. వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, తన హయాంలో రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షేమ పాలన అందించారని గుర్తుచేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, జడ్పీటీసీ పిల్లి ఉమా ప్రణతి, తెనాలి ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దాళి శేషాచలం, షేక్ దుబాయ్ బాబు, దేసు శ్రీనివాసరావు, పార్టీ నేతలు బూరెల దుర్గాప్రసాద్, మన్నవ ప్రభాకర్, తాడిబోయిన రమేష్, కఠారి హరీష్, కాకి దేవసహాయం, అత్తోట చంటి, యలవర్తి సాంబశివరావు, భీమవరపు సంజీవరెడ్డి, గుదిబండి కృష్ణ కిశోర్‌రెడ్డి, బొంతు నరేంద్రరెడ్డి, జలగం రామకృష్ణ, కాళిదాసు సత్యం, గోల్డ్ రహిమా, వంపుగళ్ల కృష్ణ, ప్రసాదం సురేష్, పినపాటి అనిల్, మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ


జాతీయజెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న ప్రఖర్‌జైన్

తెనాలి: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం జాతినేతల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబ సభ్యులను సత్కరించారు. విధినిర్వహణలో ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ముందుగా ఎన్‌సీసీ విద్యార్థులు గౌరవ వందనంతో సబ్‌కలెక్టర్‌కు స్వాగతం పలుకగా, కార్యాలయ ఉద్యోగులు, డివిజనులోని రెవెన్యూ ఉద్యోగులకు సబ్‌కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.


కేఎస్ఎం స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కౌన్సిలర్లు మానసరెడ్డి, అరుణ


రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న శంకరరావు


15వ వార్డులో విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ కోటేశ్వరరావు, నాయకులు


మార్తా నర్సింగ్ కాలేజీలో జెండా వందనం చేస్తున్న చైర్మన్ ఈశ్వరరావు


జనసేన పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న రమణరావు


కొల్లిపరలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న సర్పంచ్ పిల్లి రాధిక


ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న కిరణ్


విశ్రాంత ఆర్మీ ఉద్యోగస్తులను సన్మానిస్తున్న కౌన్సిలర్ సుజాత, శ్రీను


కొల్లిపర రెవెన్యూ కార్యాలయంలో జాతిపితకు పూలమాల వేస్తున్న తహసీల్దారు సిద్ధార్థ

క్లుప్తంగా

స్వాతంత్య్ర సమరయోధులకు సత్కారం



తెనాలిరూరల్: స్వాతంత్య్ర సమరయోధులను రెవెన్యూ అధికారులు గురువారం సత్కరించారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పట్టణానికి చెందిన స్వాతంత్య్ర సమరయోధులు, వారి కుటుంబసభ్యులను సత్కరించి పండ్లు అందజేశారు. స్వాతంత్య్ర సమరయోధుల భార్యలు కె. రజితకుమారి, కె. కాంతమ్మ, వి. మీనాక్షిలను తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ సిద్దెల హెనాప్రియ, ఇతర అధికారులు సత్కరించారు.

పేదలకు అన్నదానం



తెనాలిఅర్బన్: తెనాలి మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్, 15వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి అన్నదాన కేంద్రంలో గురువారం పేదలు, యాచకులకు అన్నదానం చేశారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, కుర్రా సుజాత, నాయకులు మన్నవ ప్రభాకర్, కుక్కల వాసు, ఎస్.వెంకట్రావు, కుర్రా శ్రీను, ఆయన మిత్రులు జిడుగు తులసీ, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో ముగిసిన ప్రదర్శన



తెనాలిరూరల్: దేశ విభజన భయానక దినోత్సవం సందర్భంగా తెనాలి రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శన గురువారంతో ముగిసింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ గుంటూరు ఫీల్డ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయగా సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ బుధవారం ప్రారంభించిన సంగతి తెలిసిందే. రెండు రోజుల పాటు ప్రదర్శనను ఏర్పాటు చేశారు. సీబీసీ గుంటూరు ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ఆర్. రమేశ్‌చంద్ర, తెనాలి రైల్వేస్టేషన్ మేనేజర్ టి. వెంకటరమణ పర్యవేక్షించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రైల్వే అధికారులు జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బందితో కలసి స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను నిర్వహించి జాతీయ గీతాన్ని ఆలపించారు.

పేదలకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ



తెనాలిఅర్బన్: కూచిపూడి ప్రసూన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కఠెవరం గ్రామంలోని పేదలకు స్టీల్ ప్లేట్లు, గ్లాస్లు గురువారం పంపిణీ చేశారు. అలాగే పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రసాద్, ట్రస్ట్ వ్యవస్థాపకులు కూచిపూడి జాన్‌బాబు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం



తెనాలిఅర్బన్: గత విద్యాసంవత్సరంలో నిర్వహించిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో నందివెలుగులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మేము సైతం సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్కూల్ ఆవరణలో నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.మూడు వేలు, రెండు వేలు, వెయ్యి చొప్పున అందజేశారు. అలాగే పేద విద్యార్థులు టి.జగదీష్, ఉమామహేశ్వరికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున ఉన్నత చదువుల నిమిత్తం నగదు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ధూళ్ళిపాళ్ళ పవన్‌కుమార్, సంస్థ అధ్యక్షులు కల్యాణం సాంబశివరావు, ప్రతినిధులు నరసింహారావు, జగన్‌మోహన్‌రావు, షుకూర్ బాషా, హనుమంతరావు, కళ్యాణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే శివకుమార్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసిన స్థానిక మహిళా ప్రజాప్రతినిధులు
- శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ శ్రేణులు, అభిమానులు


కేక్ కట్ చేస్తున్న తాడిబోయిన రాధిక, మహిళా కౌన్సిలర్లు

తెనాలి: వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ జన్మదిన వేడుకలను గురువారం గంగానమ్మపేటలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్‌చైర్మన్ అత్తోట నాగవేణి, పార్టీ మహిళా నేతలు మన్నవ శాంతిశ్రీ, కావేటి నిర్మల, కౌన్సిలర్లు కొర్ర యశోద, పెదలంక లక్ష్మీలావణ్య, వీర్లపాటి విజయలక్ష్మి తదితరులు కేక్‌ను కట్‌చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల భారీసంఖ్యలో పాల్గొన్నారు. శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పార్టీ అధ్యక్షులతోపాటు జడ్పీటీసీ పిల్లి ఉమాప్రణతి, తెనాలి ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, కౌన్సిలర్లు యాతాటి అనిల్, తోట రఘురామ్, షేక్ ఇస్మాయిల్, కుర్రా సుజాత, పెచ్చింగ్ సుభాని, న్యాయవాదులు ఎలిజెబెత్‌రాణి, చింకా సురేష్, డి.మల్లికార్జునరెడ్డి, కేఎం విల్సన్, గుంటూరు కృష్ణ, పార్టీ నేతలు పెదలంక వెంకటేశ్వర్లు, తట్టుకూళ్ల అశోక్‌యాదవ్, కాళిదాసు వెంకటేశ్వరరావు, పాటిబండ్ల శ్రీనివాసరావు, పెసర్లంక రమణ, కాకి మనోజ్, కోలా వాసు, కొడాలి క్రాంతి, దేవరపల్లి భూషణం, కసుకుర్తి నాగమల్లేశ్వరరావు, చిక్కాల రవీంద్ర, టిక్స్ బాల, భీమవరపు శివకోటిరెడ్డి, చంచల రామిరెడ్డి, ఈదా యశ్వంత్‌రెడ్డి, గొర్రెపాటి వేణుగోపాలరెడ్డి, వంగా సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అరవిందుల జయంతి వేడుకలు

తెనాలి: పట్టణ నాజరుపేటలోని శ్రీఅరవింద విద్యాకేంద్రంలో శ్రీఅరవిందుల వారి 142వ జన్మదిన వార్షికోత్సవం, 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత అక్కడి ధ్యానమందిరంలో సామూహిక ధ్యానం చేశారు. విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ అనంతరం, దీప్తి పబ్లికేషన్స్ ఎండీ డాక్టర్ ఎ.ఆంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రం విశ్రాంత అనౌన్సర్ పన్నాల సుబ్రహ్మణ్య భట్టు, మాజీ డైరెక్టర్ మంజులూరి కృష్ణకుమారి అతిథులుగా హాజరయ్యారు. ఆధ్యాత్మిక పత్రిక 'దివ్యదీపిక'ను ఆవిష్కరించారు. 'ది ట్విన్ అవతారాస్ ఆఫ్ ది వరల్డ్' అనే పుస్తకాన్ని పూర్వవిద్యార్థి వింధ్య, సురేంద్ర దంపతులు ఆవిష్కరించారు. విద్యాకేంద్రం డైరెక్టర్ కె.సంపూర్ణ అధ్యక్షత వహించారు. శ్రీ అరవిందులు స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొనడాన్ని, ప్రపంచానికి ఇచ్చిన సందేశం వంటి విశేషాలను వివరించారు. శ్రీఅరవింద ఆశ్రమం నుంచి వచ్చిన సందేశాన్ని బాషా చదివి వినిపించారు. శ్రీ అరవింద విద్యాకేంద్రం ప్రధానోపాధ్యాయిని ఆర్.నిర్మలాకుమారి, నాగమల్లేశ్వరి, సీహెచ్ సురేష్, కె.నాగేశ్వరరావు, వై.మోహనరావు, లక్ష్మి మాట్లాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కళల కాణాచి అధ్యక్షుడిగా సాయిమాధవ్ బుర్రా

ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం


ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం

తెనాలి: పట్టణానికి చెందిన ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళల కాణాచి నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం స్థానిక బుర్రిపాలెంరోడ్డులోని పట్టణ రంగస్థల కళాకారుల సంఘ భవనంలో నిర్వహించారు. 2019లో స్థాపించిన సంస్థ కార్యవర్గం కాలపరిమితి పూర్తికావటంతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కళల కాణాచి నూతన అధ్యక్షుడిగా ప్రముఖ సినీ సంభాషణల రచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా ప్రవాస భారతీయుడు డాక్టర్ బాబు ఆర్. వడ్లమూడి, ఉపాధ్యక్షుడిగా చెరుకుమల్లి సింగారావు, ప్రధాన కార్యదర్శిగా రంగస్థల, టీవీ, సినీ నటుడు గోపరాజు విజయ్, సహాయ కార్యదర్శులుగా అయినాల మల్లేశ్వరరావు, కొండముంది రమేష్‌బాబు, కత్తి సౌజన్య, కోశాధికారిగా దేవరపల్లి భవాని, ఇతర కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు.

ఏసీ మెకానిక్ ఆత్మహత్య

స్నేహితుడికి ఫైనాన్స్‌లో వస్తువులు ఇప్పించి..

తెనాలిరూరల్: స్నేహితుడికి ఫైనాన్స్‌లో గృహోపకరణాలు ఇప్పించి ఏసీ మెకానిక్ స్నేహితుడు ఈఎంఐలు చెల్లించకపోతుండడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని తేలప్రోలుకు చెందిన ఏసీ మెకానిక్ షేక్ జాకీర్‌హుస్సేన్ (25) తన స్నేహితుడికి ఫైనాన్స్‌లో గృహోపకరణాలు ఇప్పించాడు. కొద్ది నెలలుగా ఈఎంఐలు చెల్లించకపోతుండడంతో ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాడు. ఇంటో విషయం తెలియడంతో ఈ నెల 8వ తేదీన ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా కుటుంబసభ్యులు గుంటూరు వైద్యశాలకు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. వైద్యశాల నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్ఐ పి. కోటేశ్వరరావు తెలిపారు.